వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 15 మార్చి, 2024



## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి: ఎమ్ఈఓ సలీమ్ షరీఫ్

కోదాడ/నడిగూడెం,మార్చి 14 (వాయిస్ టుడే ప్రతినిధి) విద్యార్థుల క్రమ శిక్షణ తో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సలీమ్ షరీఫ్ అన్నారు. మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం లో పదవ తరగతి విద్యార్థులకు వేడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గా హాజరైన ఎమ్ఈ ఓ మాట్లాడుతూ ఈ నెల లో జరగనున్న పదవ తరగతి పరీక్షలలో పాఠశాల విద్యార్థుల నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాల కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. అనంతరం త్రిపురవరం గ్రామానికి చెందిన రంగాచార్యులు జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థుల కు ఆయన కుమారులు శ్రీనివాస్, నాగేందర్ లు అందించిన పరీక్షా సామాగ్రి ని అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఉపాధ్యాయులు శారద,నాగలక్ష్మి, సునీత కుమారి,శ్రీ నివాసరావు,చిన్నప్ప కరివిరాల హెచ్.ఎమ్. బ్రహ్మానందం పాల్గొన్నారు.



## పుస్తె మట్టెలు అందచెత....

కామారెడ్డి బ్యూరో మార్చ్14 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా దోమకోండ మండలొని లింగుపల్లి గ్రామంలో గంగు అంజయ్య కూతురు పెళ్లికి జిల్లా అధ్యక్షుడు మామిళ్ల అంజయ్య,లింగుపల్లి అధ్యక్షుడు గంగు రమేష్ మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందచెశారు.

## భద్రాచల రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయండి

### కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి14) గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాచల రామాలయ అభివృద్ధి ప్రణాళిక మరియు భూసేకరణ తదితర అంశాలపై దేవాదాయ, రెవెన్యూ, భూమి మరియు కొలతలు, గ్రామపంచాయతీ మరియు ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భూసేకరణ కు భద్రాచల తాసిల్దార్, గ్రామపంచాయతీ ఈవో, రామాలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మండల సర్వేయర్ తో కూడిన జాయింట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆలయ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణ కు సంబంధించిన ప్రణాళికలను మూడు రోజుల్లోగా నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇవ్వవలసిన అనుకూలమైన భూమిని గుర్తించవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసి సోమవారం నాడు నివేదికలు అందజేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. భద్రాచల రామాలయ భూములకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆలయ ఈవో రమాదేవిని మరియు భద్రాచలం ఆర్డిఓ దామోదర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, భూమి కొలతలు మరియు సర్వే ఏడి కుసుమకుమారి, కలెక్టరేట్ సూపర్డెంట్ రమాదేవి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, కలెక్టరేట్ భూ సేకరణ సీనియర్ సహాయకులు యాసిన్ పాషా మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్మశానంలో ఐమాక్స్ లైట్, బోరు ప్రారంభం



రాయికల్:మార్చి 14 (వాయిస్ టుడే) రాయికల్ సామూహిక స్మశాన వాటిక లో గత అనేక సంవత్సరాలుగా శవాలు ఖననం చేయాలంటే రాత్రి వేళలో సెల్ ఫోన్ లైట్స్ తో చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి ప్రజలు అనేకసార్లు నైట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి కూడా చేశారు దాంతోపాటు స్మశాన వాటికలో నీటి సౌకర్యం కొరతతో అనేకసార్లు వాటర్ ట్యాంకులు వినియోగించాల్సిన దుస్థితి దాపరిస్తు ఉంది ఇలాంటి పరిస్థితిని గ్రహించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన కోటా నుండి నిధులు మంజూరు చెయ్యగా బోర్ మరియు మోటార్ మరియు హైమస్ లైట్ ను ఏర్పాటు చేశారు. ఇట్టి సందర్భంగా లైట్ ను మరియు బొరును మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు ప్రారంభించారు. సమన్వయంతో అభివృద్ధి పనుల్లో అందరూ పలుపంచుకోవాలని అలాంటప్పుడే పట్టణ అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ,కౌన్సిలర్ లు మ్యాకల అనురాధ ,కల్లెడ సునీత ,మహేష్ గౌడ్ ,మహేందర్ ,శ్రీరాముల సువర్ణ ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ ,కొయ్యడి మహిపాల్ ,ఎద్దండి దివాకర్ ,రాకేష్ నాయక్ ,మోర రాంమూర్తి ,నాగరాజు ,కటకం రాజేశం ,నర్సయ్య ,చిట్టి ,గంగారెడ్డి ,షాకీర్ ,కడకుంట్ల నరేష్ ,దిలీప్ ,రెడ్డి ,గోపాల్ ,రవి ,సతీష్ ,ప్రభాకర్ ,జనార్దన్ ,సాయి ,రాజు ,రాజేష్ ,శివ,బాబు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

**నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి**

**భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి**

**శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్**




వనపర్తి మార్చ్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తో కలిసి నోడల్ అధికారులు, సెక్టరియల్ అధికారులు, ఎస్.ఎస్.టి/ఎఫ్.ఎస్.టి బృందాలు, పోలీస్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యతల పై అవగాహనా, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమవళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వస్తుందని, నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పని చేసే సిబ్బంది తెలిసి తెలియక చేసే తప్పులకు సైతం అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. అందరూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే తొలి 24, 48, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఒక్కో నోడల్ అధికారికి సంబంధించిన విధులు వారి బాధ్యతలను వివరిస్తూ ప్రొజెక్టర్ పై చూపిస్తూ అవగాహన కల్పించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కుపై స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు వారి విధులు జగ్రత్తగా నిర్వహించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈవీఎంల తరలింపు, అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. షెడ్యూల్ వెలువడిన తర్వాత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత, రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం కానీ చేయవద్దనీ అది ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తుందన్నారు. ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్.ఎస్. టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోని ఏ అభివృద్ధి పనులను మొదలు పెట్టడానికి వీల్లేదని సూచించారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసు కోవాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఎన్నికల్లో భాగంగా పౌరుల నుంచి మొబైల్ యాప్ ద్వారా కానీ, ఇతర మాధ్యమాల ద్వారా కానీ వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి, చర్యలు తీసుకొని రిపోర్టు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులందరికీ సీ విజిల్, ఈ ఎస్ఎంఎస్, ఎన్ కోర్ అప్లికేషన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. బైండోవర్ కేసుల అంశంలో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా, జాగ్రత్తగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎఫ్వో నవీన్, ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్, అందరు నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు,ఫ్లైయింగ్ సర్వేవలెన్స్, విజిలన్స్,వీడియో బృందాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి

వనపర్తి మార్చ్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై మార్చి 16వ తేదీన నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న విజయ సంకల్ప సభ కు వనపర్తి మండలంలోని బూతు కమిటీ, మండల, జిల్లా స్థాయి నాయకులు బిజెపి సానుభూతిపరులు వివిధ వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా హాజరై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు సంద వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా మొదటి జాబితాలోని చోటు సంపాదించుకున్న భరత్ ప్రసాద్ గెలుపు కోసమై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాగర్ కర్నూల్ సభకు రావడం జరుగుతుందని , వనపర్తి నియోజకవర్గం నుండి అదేవిధంగా వనపర్తి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి నాగర్ కర్నూల్ పార్లమెంటులో బిజెపి తప్ప ఏ పార్టీ గెలుపు దరిదాపుల లేదని తెలియజేయాల్సిన అవసరం ఉందని దానికి మండలంలోని అన్ని స్థాయిల నాయకులు కృషిచేసి పెద్ద సంఖ్యలో సభకు హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కడుకుంట్ల గ్రామానికి చెందిన గోపులాపురం వెంకటేష్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. వెంకటేష్ యాదవ్ కు జిల్లా అధ్యక్షులు డి నారాయణ సీనియర్ నాయకుడు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి లు బిజెపి కండువా వేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ,మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ ,నాయకులు బాలరాజు ,పోతు శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్ , సుదర్శన్ , రాజేష్, రాజేందర్, మల్లేష్, బాలరాజు, రాము,అంజి ,బీసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలి

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి మార్చ్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) కేంద్ర ఆహార సంస్థ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు అందించాల్సిన పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2020-21, 2021-22 సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 430 ఏసీకేల ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖకు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు . 2022-2023 రబీ సీజన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 546 ఏసీకేలను కేంద్ర ఆహార సంస్థకు అప్పగించాలని చెప్పారు. 2023-24 ఖరీఫ్ సీజన్కు సంబంధించి 71 రైస్ మిల్లర్లు 4418 ఏసీకేల ధాన్యాన్ని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు వెళ్లినపుడు రైస్ మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. తక్కువ నాణ్యత కలిగిన ధాన్యాన్ని స్థానంలో మంచి ధాన్యాన్ని రీప్లేస్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీసీఎస్వో నగేశ్, రైస్ మిల్లర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గురువారం మా లక్కోర గ్రామ అభివృద్ధిలో బాగంగ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసినటువంటి మండల అధ్యక్షులకు నాయకులకు కార్యకర్తలకు మా లక్కోర గ్రామం తరపున ధన్యవాదాలు.

